గాంధారిలో ఎరువుల దుకాణాలపై

## వ్యవసాయ శాఖ తనిఖీలు



2లో




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 19-11-2025

పేజీలు : 9


## తాండూర్ ప్రత్యేక ఫీడర్ లైన్ ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగిరెడ్డిపేట్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామా శివారులోని 33 కెవి సబ్ స్టేషన్ నుండి తాండూర్ గ్రామానికి ప్రత్యేక ఫీడర్ లైన్ ను ఏర్పాటు చేయడంతో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఫీడర్ లైన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల తాండూర్, కిచ్చన్నపేట్, అక్కంపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండడంతో గ్రామస్థుల కోరిక మేరకు తాండూర్ గ్రామానికి సుమారు రూ. 5 లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేశామని,ఈ ఫీడర్ ఏర్పాటు ద్వారా తాండూర్ గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్య ఉండదని ఎమ్మెల్యే తెలిపారు.సబ్ స్టేషన్ నందు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన గ్రామా పంచాయితీ

తరువాయి 2లో



6లో

## నియోజకవర్గంలో రూ.10కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసాం

* త్రిలింగేశ్వరా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా
* ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

## కవిత రైస్ మిల్ లో భారీ పిడిఎస్ బియ్యం పట్టివేత

* మూడు వాహనాలు సీజ్

నిజామాబాద్ రూరల్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ సమీపంలోని కవిత రైస్ మిల్లో పిడిఎస్ బియ్యం అన్‌లోడింగ్ జరుగుతుండగా పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ధర్పల్లి సీఐ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ బృందంతో కలిసి మంగళవారం ఉదయం మిల్లుపై దాడి నిర్వహించారు. దాడిలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న మూడు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. వెంటనే పోలీసులు విషయం గురించి జిల్లా సివిల్ సప్లై అధికారి డిటి రవి రాథోడ్‌కు సమాచారం అందించారు. డిటి రవి రాథోడ్ సంఘటన స్థలానికి చేరుకుని మిల్లులో ఉన్న



బియ్యం నిల్వలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా మొత్తం 11,208 కిలోల పిడిఎస్ బియ్యం ఉన్నట్టుగా తూకం ద్వారా నిర్ధారణ అయినట్లు డిటి తెలిపారు. మూడు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై రామకృష్ణ వెల్లడించారు. తదుపరి విచారణలో భాగంగా డిటి రవి రాథోడ్

తరువాయి 2లో



3లో

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లక్ష్యాలను

## పకడ్బందీగా చేపట్టాలి

* జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

# నేటి నుండి రైతులు తమ పత్తి ని సీసీఐ కేంద్రాలకు తీసుకురావాలి

- జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తమ
- * నిరవధిక బంద్ విరమణ
- * జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లాలో పత్తి కొనుగోలు సంబంధ అంశాల పరిష్కారానికి మంగళవారం కీలకంగా సమావేశం జరిగింది. సీసీఐ సీఎండీ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జిన్నింగ్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు హామీలను త్వరితగతిన నెరవేర్చుతామని స్పష్టంగా తెలియజేశారు. దీంతో జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తమ నిరవధిక బంద్‌ను విరమించుకున్నారని అన్నారు. అందువల్ల రైతులు రేపటి నుండి సీసీఐ కొనుగోలు కేంద్రాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పత్తిని తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

*** పత్తి దిగుబడి ఎక్కువ వచ్చినా రైతులు దిగులు చెందవద్దు : కలెక్టర్**

**సూచన**

రైతులలో కొందరు పత్తి దిగుబడి ఎక్కువగా రావడం వల్ల క్రాప్ బుకింగ్‌లో సమస్యలు వస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, జిల్లాకలెక్టర్ ముఖ్య సూచనలు చేశారు. మీ పత్తి పంట దిగుబడి అధికంగా వచ్చినప్పుడు వెంటనే సంబంధిత గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) ను సంప్రదించాలన్నారు. ఏఈఓ మీ తాజా దిగుబడిని క్రాప్ బుకింగ్‌లో ఆన్లైన్ లో నమోదు చేసి ధృవీకరిస్తారన్నారు. ధృవీకరణ పూర్తయిన తర్వాత రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తి అమ్ముకోవచ్చునని ప్రతి రైతు తమ అసలు దిగుబడి వివరాలను ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




# ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తున్న జిల్లా పోలీసులు

- * ఈ సంవత్సరం రూ. 2 కోట్ల 75 లక్షల విలువైన 1722 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత
- * స్పెషల్ డ్రైవ్ ద్వారా 143 (మొత్తం విలువ సుమారు 23 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ.
- * జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : సెల్ ఫోన్ పోయినా,చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదు సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చు అని జిల్లా పోలీస్ అధికారి యం.రాజేష్ చంద్ర, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనదని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు అని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, అలాగే సిమ్ కార్డ్ ను బ్లాక్ చేసి అదే నంబరుతో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్పీ వివరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఆరు మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరం తొమ్మిధవ దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 143 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 1,722 మొబైల్ ఫోన్లు, సుమారు 2.75 కోట్ల విలువగలవి, బాధితులకు అందజేశాం అని ఎస్పీ అన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,169 మొబైల్ ఫోన్లు (6.67 కోట్ల విలువగలవి) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 143 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# గాంధారిలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ తనిఖీలు

గాంధారి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని ఉన్న ఎరువుల దుకాణాలను ఏడీఏ మాధురి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజలింగం కూడా పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా దుకాణాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్‌లు, స్టాక్ రిజిస్టర్‌లు, బిల్లు పుస్తకాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు రాజలింగం చెప్పారు. అధికారుల సూచనల మేరకు ప్రతి రైతుకు బిల్లు అందించడం తప్పనిసరి అని, ఎటువంటి అక్రమ నిల్వలు లేదా అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# పత్తి రైతులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వం

సదాశివనగర్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మళ్లీ రైతన్నలు మధ్య దళారీలను ఆశ్రయించవలసిన దుస్థితి ఏర్పడిందని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయగౌడ్ ఆరోపించారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్, మర్కల్ గ్రామాల్లో పత్తి చేను పరిశీలించారు. పత్తి పంటకు మద్దతు ధర లభించడానికి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం ఎకరానికి ఏడు కింటల్లా పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన పెట్టడం రైతులను వంచించడం కాదా అని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా తేమ శాతం ఈ యాప్ ను ఏర్పాటు చేసి తేమ శాతం చూసుకోవాలని సూచించడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులు ఏడాదికి ఒక్క పంట మాత్రమే పత్తిని సాగు చేస్తారని ఎకరానికి 12



నుంచి 15క్వింటాల పత్తి పండిస్తారని వారు పేర్కొన్నారు. ఆ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. రైతులను మోసం చేసి వ్యవసాయాన్ని కార్పొరేటర్ అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి పండించిన పంటను మొత్తం గిట్టుబాటు ధర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యంత్రాంగం ద్వారానే తేమశాతాన్ని పరిశీలించాలని వారు పేర్కొన్నారు. గతంలో 18 నుంచి 12 శాతం వరకు తేమశాతాన్ని చూసే కేంద్రం నేడు 10 శాతం ఉండాలని నిబంధన విధించడం రైతులకు ఏ విధంగా మేలు చేస్తుందో తెలుపాలన్నారు. నిరక్షరాష్యులైన రైతులు యాప్ ద్వారా తీమశాతాన్ని ఎలా చూస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పాత పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని లేదా రైతుల ఉసురు తలుగుతుందని అన్నారు. కేంద్రం కుట్రపూరితంగా నల్ల చట్టాలను వ్యతిరేకించిన రైతాంగాన్ని వంచించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని అనుమానం వ్యక్తం చేశారు. వీరి వెంట రైతులు జగన్ రెడ్డి, చాకలి లింగం తదితరులున్నారు.



# తాండూర్ ప్రత్యేక ఫీడర్ లైన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగిరెడ్డిపేట్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామా శివారులోని 33 కెవి సబ్ స్టేషన్ నుండి తాండూర్ గ్రామానికి ప్రత్యేక ఫీడర్ లైన్ ను ఏర్పాటు చేయడంతో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఫీడర్ లైన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల తాండూర్, కిచ్చన్నపేట్, అక్కంపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండడంతో గ్రామస్థుల కోరిక మేరకు తాండూర్ గ్రామానికి సుమారు రూ. 5 లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేశామని, ఈ ఫీడర్ ఏర్పాటు ద్వారా తాండూర్ గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్య ఉండదని ఎమ్మెల్యే తెలిపారు. సబ్ స్టేషన్ నందు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన గ్రామా పంచాయితీ వర్కర్ బాబా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించడంతో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, డీఈ విజయ్ సారథి, తహాశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ లలితా కుమారి, ఏఈ నాగరాజు, లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సంజీవులు, జీవరత్నం, వసురం తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి

* **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 18. (ప్రజాజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి పై మూడు మండలాల ఎంపిడిఓ లతో సమీక్ష సమావేశం. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మూడు మండలాలైన మాచరెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట్ ఎంపిడిఓ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకొని వంద శాతం ఇంటి నిర్మాణ పనుల లక్ష్యాలను చేరుకోవాలని, ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ దశలో ఉన్న వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ రోజూ మూడు మండలాలతో రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. మాచరెడ్డీ మొత్తం 345 మంజూరై మర్కావుట్ కాగా అందులో 200 ఇళ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, లింగం పెట్ 519 కి మంజూరు కాగా 397 ప్రారంభించి 310 పురోగతిలో ఉన్నాయని, అలాగే నాగిరెడ్డి మండలం లో 323 మంజూరులో 246 ప్రారంభించి 177 ప్రోగ్రెస్ లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న జరిగే బీడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

* **బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**
* **బీడీ ఆకు పైన తంబాకు పైన కేంద్ర బిజెపి ప్రభుత్వం వేసిన 28% జిఎస్టిని తొలగించాలి**




కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్యుల సమావేశంలో చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడాడు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు ప్యాకర్స్ కు చాటన్ బట్టి వాలా టేకేదారులకు అందరికీ విజ్ఞప్తి చేశారు ఈ మహాసభలకు బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. బీడీ యూనియన్ మహాసభలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఇప్పటికీ బీడీ యూనియన్ అభివృద్ధి చెందిందని కార్మికుల సమస్యల మీద వారు ఎదుర్కొంటున్న కంపెనీల యొక్క వేధింపుల పైన అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రధానంగా దేశాయి బీడీ కంపెనీ అట్లాగే శివాజీ టెలిఫోన్ లంగర్ బీడి కార్మికుల సమస్యల మీద ప్యాకర్స్ టేకేదార్ సమస్యల మీద సంఘం పని చేసిందని తెలియజేశారు రాబోయే మూడు సంవత్సరాల కోసం ఈ మహాసభల్లో దిశా నిర్దేశం చేసుకోవాల్సి ఉంటుందని బీడి కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు కంపెనీల దోపిడీ పైన పోరాటాలు ఇంకా ఉదృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఆకుపైన తంబాకు పైన 28 శాతం జీఎస్టీ విధించిందో దాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా నాయకులు కర్రల సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




# వైకుంఠ వాహనానికి మరమ్మతు చేయిస్తా

రామారెడ్డి నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : నా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి వైకుంఠ రథానికి మరమ్మతు చేయిస్తానని దాత, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని రామారెడ్డి గ్రామానికి తన తండ్రి పేరు పై వైకుంఠ రథాన్ని గతంలో వితరణ చేయగా, రథం గత కొన్ని రోజులుగా మరమ్మతులకు నోచుకోక వాడుకలో లేకపోవడం వలన విషయం తెలుసుకున్న దాత మాజీ జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి మరమ్మతుకు స్పందించారు. మండలానికి ఏర్పాటుచేసిన అంబులెన్స్ కు డీజిల్ కేటాయించకపోవడంతో, ఎవరు వినియోగించుకోవడంలేదని తెలిసి, జిల్లా అధికారి తో మాట్లాడ డంతో, దాతల సహకారంతో గాని ప్రభుత్వపరంగా గాని డీజిల్ ఏర్పాటు చేసి ప్రజలకు అంబులెన్స్ సౌకర్యం చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, చింతకుంట కిషన్, అంబాయి ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## అంబులెన్స్ సేవలు ఉచితంగా అందించాలి

రామారెడ్డి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : అంబులెన్స్ విషయమై ఇంచార్జ్ డిఎంహెచ్ఓ డాక్టర్ దివ్య తో తాజా మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి చరవాణి తో మాట్లాడడం జరిగింది.రామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి గతంలో ప్రభుత్వ అంబులెన్స్ ను కేటాయించారు కానీ దాని సేవలను మరిచారు. యొక్క అంబులెన్స్ వినియోగించుకోవడానికి పేషెంట్లు తమ సొంత డబ్బులతో డీజిల్ పోసుకుని ఉపయోగించుకుంటున్నారు. ఈ విషయం పై పేషంట్ల అవస్థలు తెలుసుకొని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఇన్చార్జి డిఎంహెచ్ఓ దివ్య తో చరవాణి ద్వారా అంబులెన్స్ నిరుపయోగంగా ఉండుట కు సహకరించాలని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువ మంది ప్రభుత్వాసుపత్రికి వచ్చే వాళ్ళు డబ్బులు లేక ఇబ్బందులు పడతారు కాబట్టి వారికి ఇబ్బందులు కలగకుండా హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డీజిల్ సౌకర్యం కల్పించాలని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన డాక్టర్ ముత్యపు సురేష్, కూడా స్పందించి మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింతకుంట కిషన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, పాల్గొన్నారు.



## అచీవ్‌మెంట్‌పై దృష్టి... అధికారులతో సమీక్ష సమావేశం

గాంధారి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలో మంగళవారం డీపీఎం రాజయ్య, ఏపీఎం ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో బీఎల్ పైనా సీసీలు, వీఎంఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ విభాగాల పనితీరును ఖండనల వారీగా పరిశీలించి, ప్రగతిని అధికారులు సమీక్షించారు. సమావేశంలో మాట్లాడుతూ డీపీఎం రాజయ్య, డిసెంబర్ 31 నాటికి 100% అచీవ్‌మెంట్ సాధించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా తెలియజేసారు. లక్ష్యాలు చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో, వేగవంతంగా పనిచేయాలని సూచించారు.అలాగే ప్రస్తుత పనుల్లో ఉన్న సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై విభాగాల వారీగా చర్చ జరగగా, సేవల నాణ్యతను మెరుగుపరచడంపై అధికారులు దృష్టిసారించారు. కార్యక్రమాల అమల్లో పారదర్శకత, సమయపాలనపై కఠిన సూచనలు జారీ చేయడం జరిగింది.ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లో గ్రామాలు వెనుకంజ : అవినీతి నాయకులు

* స్వలాభం కోసం స్వార్ధ రాజకీయాలు చేస్తున్న నాయకులు?
* మెరిట్ నాయకులమని చెప్పకుంటూ ప్రజలకు మోసం?
* గ్రామాల అతిగతి లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం?
* రానున్న ఎన్నికల్లో అయినా గ్రామాల రాత మారేనా?



భిక్కనూరు నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ..... రానున్న ఎన్నికలలో కుల,మత వర్గలు చూడకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకున్ని ఎన్నుకోవడం లో నేటి యువత పాత్ర ప్రధానమని, సాధ్యమైనంత వరకు యువత సమర్ధుడైన నాయకున్ని ఎన్నుకోవడంలో తోటి వారికి అవగాహన కల్పిస్తూ, ప్రజల్లో ఆలోచనలను రేకెత్తించే విధంగా నేటి యువత స్ఫూర్తిగా నిలవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా అవినీతి నాయకులకు చెక్ పెట్టే విధంగా గ్రామ స్వరాజ్యం కోసం యువత మరియు ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వారు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా మంచి నాయకున్ని ఎన్నుకొని, అభివృద్ధి గ్రామాల నుంచి మొదలుపెట్టి క్రమంగా మండలాలు జిల్లాల వారీగా రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాబట్టి అభ్యర్థులు ఇచ్చే మద్యానికి, డబ్బుకు లొంగకుండా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకొని అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన సూచించారు.

## ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా..?

* బిఆర్ఎస్ నాయకులు



రామారెడ్డి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : రామారెడ్డి నుండి కామారెడ్డి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్, పాత పెట్రోల్ బంకు నుండి గోల్లపల్లి క్రాసింగ్ రోడ్డు వరకు ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇరువైపులా కొట్టుకుపోయి ప్రమాదకరంగా రోడ్డు పూర్తిగా డ్యామేజ్ కావడం జరిగినది. కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి సుమారు 18 గ్రామాల ప్రజలు మరియు రామారెడ్డి మండల కేంద్రంలో పుణ్యక్షేత్రమైన శ్రీ కాలభైరవ స్వామి, మద్దికుంటలో వెలిసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు, ఈ యొక్క ఆర్ అండ్ బి రోడ్డు నుండి భీంగల్, సిరికొండ, మాచారెడ్డి, నిజామాబాద్, తదితర ప్రాంతాలకు తరచుగా ప్రతిగా వాహనాలు తిరుగుతుంటాయి.కావున ప్రభుత్వము గాని అధికారులు గానీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తులు చేయించాలని అన్నారు. లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులను ఎమ్మెల్యే ని ముట్టడించి ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, బాల్దేవ్ అంజయ్య, హనుమయ్యల రాజయ్య, ఇసాయిపేట బైరయ్య, డాక్టర్ సుధాకర్, జంగం లింగం, గాండ్ల రమేష్, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు రెడ్డి మల్లేష్, కట్లకుంట్ల రాజన్న, కాసర్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

గాంధారి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి స్థానిక భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం గ్రామానికి చెందిన గోతి దేవి సింగ్ రూ.55,051/ లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయ నిర్మాణ పనులు వేగవంతం కావాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందించామని గోతి దేవి సింగ్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సహాయానికి ధన్యవాదాలు తెలుపుతూ, మరిన్ని భక్తులు కూడా తమ వంతు సహకారం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ, గుర్జాల్ తాండ గ్రామస్థులు గోతి దేవి సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్, రాతిరామ్ నాయక్ మాజీ సర్పంచ్,గోతి సాయిమాల్, పెల్య సాయిమాల్ పాల్గొన్నారు.



# లబానా సమాజ అత్యవసర సమావేశం

*** 20న కొత్త కమిటీల నియామకాలకు ఏర్పాట్లు పూర్తి**



గాంధారి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : లబానా సమాజ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కీలక కమిటీ నియామకాలకు సంబంధించి అత్యవసర సమావేశం వచ్చే గురువారం గాంధారి మండల కేంద్రంలోని లక్ష్మమ్మ దేవి మందిరంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా నాయకులు హాజరు కానున్నారు.సమావేశానికి రాష్ట్ర లబానా సమాజ్ స్టేట్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ అధ్యక్షత వహించనున్నారు. ఉమ్మడి నిజామాబాదు జిల్లా ప్రెసిడెంట్ బంతిలాల్ మంజ, గోతి దర్బార్ (మండల ప్రెసిడెంట్), నర్సింగ్ (గాంధారి మండల యూత్ ప్రెసిడెంట్) తదితరులు ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు. కొత్త కమిటీల నియామకాలు ఈ సమావేశంలో సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో జిల్లా ప్రెసిడెంట్, యూత్ ప్రెసిడెంట్, మహిళా ప్రెసిడెంట్ (ఖేలకుధ్ కమిటీ), విద్యార్థి సంఘ ప్రెసిడెంట్ వంటి కీలక పదవుల నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలోని అన్ని తాండా నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని నిర్వాహకులు స్పష్టం చేశారు.కామారెడ్డి జిల్లా తండాల నియామకాలు పిట్లం, పెద్దకొడపగల్, బిచ్కుంద, లింగంపేట, గాంధారి, జుక్కల్, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన తాండా నాయకులు హాజరై కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు.బాన్సువాడ - నిజామాబాదు రూరల్ సమావేశం వర్ని, బాన్సువాడ, మోపాల్ మండలాల లబానా నాయకులు కూడా తాజా జిల్లా కమిటీ ఎన్నికల్లో పాల్గొననున్నారు. లబానా ఉద్యోగస్తులు ఒక రోజు సెలవు తీసుకుని తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు. "అభి నహీ తో కభీ నహీ —— ఇప్పుడే కాదు అంటే ఎప్పుడూ కాదు" అనే నినాదంతో సమాజ ఐక్యత, భవిష్యత్ దిశపై విస్తృతమైన చర్చ సాగనుందని చెప్పారు.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి రూరల్, నవంబర్ 18,ప్రజా జ్యోతి : మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చింతల సుమలత శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. కలెక్టర్ ఇంటి నిర్మాణ పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకుంటూ పనులు ఎలా కొనసాగుతున్నాయి, బ్యాంక్ నుండి ఎంత రుణం పొందారు, ఇప్పటి వరకు ఎంత వ్యయం చేశారు, ఇసుక సరఫరా పరిస్థితి, నిర్మాణానికి అవసరమైన ఇతర సౌకర్యాల లభ్యత వంటి విషయాలను తెలుసుకున్నారు. త్వరితగతిన పని పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబం తమ స్వగృహంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధి దారు సుమలత మాట్లాడుతూ 2 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందనీ, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్లాబ్ వేయడం జరిగిందనీ, పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగాసంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించారా, ప్రస్తుతం ఉన్న నిర్మాణ టార్గెట్ ఎంత, మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య ఎంత,క్యాన్సల్ చేసిన ఇళ్ల వివరాలు, కారణాలు,మార్క్ వుట్ చేసిన ఇళ్ల సంఖ్య, మార్క్ వుట్ అయిన వాటిలో ఇంకా నిర్మాణం ప్రారంభం కానివి ఎన్ని అనే అంశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అర్హత గల కుటుంబం ప్రయోజనం పొందేలా పారదర్శకంగా, వేగవంతంగా పనులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, ఎంపిడిఓ,ఎంపీఓ, పంచాయితి సెక్రటరి, తదితరులు ఉన్నారు . జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.



## ఐకెపి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి రూరల్, నవంబర్ 18 : కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని కలెక్టర్ అభినందించారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 76 మంది రైతుల నుండి మొత్తం 3,142 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సేకరించిన ధాన్యాన్ని 13 లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు మండల అధికారులు పేర్కొన్నారు. అందులో 9 ట్రక్ షీట్ల ఎంట్రీలు ట్యాబ్ లో పూర్తయ్యాయని మిగిలిన 4 ట్రక్ షీట్ లకు సంబంధించిన ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా చిన్ని పోయడం (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. ఇలాంటి పారదర్శకమైన, విశ్వసనీయమైన విధానంతో పనిచేస్తున్న శాబ్ది పూర్ ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఇతర కేంద్రాలు ఆదర్శంగా తీసుకోవాలి అని కలెక్టర్ సూచించారు. పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు.

*** ఐకేపీ కేంద్రాల్లో ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. ఈ క్రమంలో ఐకెపి కేంద్రాలు పంట సేకరణలో పారదర్శకత, నాణ్యత, రైతు లాభానికి ప్రాముఖ్యతనిస్తూ ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 196 ఐకెపి కేంద్రాల్లో పాడి క్లీనర్ల సహాయంతో వరి ధాన్యాన్ని శుభ్రపరచి తూకం వేసి మిల్లర్లకు పంపించే ప్రక్రియ మరింత వేగవంతం అయింది. పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం, పాడి క్లీనర్ల ద్వారా వరిని తూర్పారబట్టడం వల్ల తరుగు తగ్గింపు, కల్తీ పదార్థాల తొలగింపు, తూకం నష్టాల నివారణ, ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయి, ఈ విధానంతో రైతులకు నష్టాలు తగ్గడంతో పాటు ధాన్య నాణ్యత కూడా పెరుగుతోంది. ప్రతి సంచికి 40.700 కిలోల ఖచ్చితమైన తూకం,ప్రతి ధాన్య సంచిని 40.700 కిలోల స్థిర తూకం ప్రకారం మిల్లర్లకు పంపిస్తున్నారు. ఈ విధంగా తూకం లోపాలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా సేకరణ నిర్వహిస్తుండడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతోంది.



## తెలంగాణ రాష్ట్రం మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్

కామారెడ్డి రూరల్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) : కార్యక్రమంలో భాగంగా పర్యావరణ సుస్థిర అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల వాల్ పోస్టర్ను కామారెడ్డి జిల్లా డిసిఈబి కార్యదర్శి శ్రీ నీలం లింగం గారి చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహారావు, సిజిఆర్ సంస్థలో ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు కే సదాశివుడు, బృందం టి శ్రీనివాస్, శ్రీ నర్సింలు, సోషల్ సవిత మేడం, జీ.నర్సింలు,తెలుగు, చంద్రశేఖర్ మహేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ళను
# తనిఖీ చేసిన అధికారులు

బీబీపేట్ మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 18 : బీబీపేట మండల కేంద్రంలో గల మల్కాపూర్ గ్రామంలో ఇందిరా ఇండ్లను మరియు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసిన మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్. మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ సూపరిండెంట్ యశోద. ఈ సందర్భంగా సూపరిండెంట్ యశోద మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రతి ఒక్క లబ్ధిదారుడు సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. మరియు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసి పార్టీ సెంటర్లలో మెనూ ప్రకారం పిల్లలకు అన్నము గుడ్లు పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, సూపరిండెంట్ యశోద, పంచాయతీ సెక్రెటరీ ఇందిరమ్మ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసి ఉంచిన
# ట్రాక్టర్ నుంచి వెయిట్లు మాయం

నాగిరెడ్డిపేట్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) : నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో ట్రాక్టర్ కీ సంబందించిన సామాగ్రి దొంగతనానికి గురైనట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన సంగారెడ్డిపేట శ్రీను ట్రాక్టర్ తో పాటు హార్వెస్టర్ ఉందని, ఈ ఖరీఫ్ సీజన్ లో ట్రాక్టర్ కు ఉండాల్సిన వెయిట్లను తన ఇంటిముందు ఉంచగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెయిట్లతో పాటు హార్వెస్టర్ చైన్ ను దొంగినించినట్లు పిర్యాదులో పేరోకున్నారు. శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మావోయిస్టుల మరణానికి
# అర్బన్ నక్సల్సే కారణం

* **కేంద్ర మంత్రి బండి సంజయ్**

వేములవాడ, నవంబర్ 18, ప్రజా జ్యోతి : 'అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో ఉంటూ కుటుంబ సభ్యులతో జల్సాలు చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడబెట్టుకొని కార్లలో తిరుగుతున్నారు. వారి మాయమాటలు నమ్మి అమాయక దళిత, గిరిజనులు తుపాకీ పట్టుకొని తిండీతిప్పలు లేక అడవుల్లో తిరుగుతూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రూ.1.5 కోట్ల విలువైన శస్త్రచికిత్సల వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేసి మీడియాతో మాట్లాడారు. 2026 మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామన్నారు. గతంలో ఇక్కడ భాజపా మాజీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణను తుపాకీతో చంపడానికి ప్రయత్నించారని గుర్తు చేశారు. హిడ్మా ఆయన భార్య సాధించిందేమిటని ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని చర్చలు జరుపుతామంటే ఒప్పుకొనే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## నియోజకవర్గంలో రూ.10కోట్ల
# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసాం

* **త్రిలింగేశ్వరా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా**
* **ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



నాగిరెడ్డిపేట్,నవంబర్18(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 4 వేల మంది లబ్ధిదారులకు గాను రూ.10 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోగల త్రిలింగేశ్వరా ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదలకు లబ్ధి చేకూరుతుందని పెళ్లి అయినా ఆడబిడ్డలకు మూడు నెలల్లోనే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్నామని,ప్రజా పాలనలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి చెక్కుల అందచేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన తెలిపారు.గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను గడువు అయ్యాక పంపిణి చేస్తే లబ్ధిదారులు బ్యాంక్ లో వేస్తె అవి బౌన్స్ అయ్యేవి అని,ఇప్పుడు నేరుగా చెక్కు రాగానే లబ్దిదారుల ఇంటివద్దనే మా కార్యకర్తలు అందజేస్తురన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు.తాండూర్ గ్రామంలో సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర గల త్రిలింగేశ్వరా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని,మా ఇంటి దేవుడు త్రిలింగేశ్వరుడు అని అన్నారు. మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని ఇది రాష్ట్రంలోనే మొదటగా మన నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ లో జరగడం సంతోషం అని అన్నారు.ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేసిన సెంటర్ ఇంచార్జి దత్తుని ఎమ్మెల్యే అభినందించారు.ఈకార్యక్రమంలోఆర్డీవో పార్థసింహారెడ్డి,తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ లలితా కుమారి,ఆర్ఐ మహమ్మద్ ఎల్లారెడ్డీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీరాంగౌడ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,నాయకులు సురేందర్ గౌడ్,సంజీవులు,కిరణ్ కుమార్,సంతోష్ కుమార్,బాబు,సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్లూర్ వెళ్లే కాలనీలో నూతన వైన్‌షాప్ వద్ద
# కాలనీవాసుల ఆందోళన



కమ్మర్ పల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి ; నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ వెళ్లే రహదారి పక్కనే నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్‌షాపును కాలనీవాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.కాలనీ ఇళ్ల మధ్యలోనే ఈ షాప్‌ను ఏర్పాటు చేయడం తమ కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తుదని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గత శనివారమే గ్రామ కార్యదర్శి గంగజమునకు వినతి పత్రం అందజేసి, సోమవారం వైన్స్ ఏర్పాటు చేస్తున్న ప్రదేశం వద్ద ధర్నా నిర్వహించరు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు . 'మద్య దుకాణం వచ్చేస్తే రాత్రివేళల్లో అల్లరి, గొడవలు, సీసాలు పగలగొట్టడం,అసాంఘిక చర్యలు పెరిగే ప్రమాదం ఉంది. మా పిల్లలు, మహిళలు బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి వస్తుంది అని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులకు మద్దతుగా సీపీఐఎంఎల్ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సత్తెక్క,పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు . 'సీపీఐఎంఎల్ కార్యాలయం ఎదురుగా మందుబాబులు రోజూ మద్యం సేవించి సీసాలు పగలగొట్టడం,మత్తులో పండుకోవడం, అక్కడే మూత్ర విసర్జన చేయడం... ఇవన్నీ కాలనీ మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఇళ్ల మధ్యలో వైన్‌షాప్ పెట్టడం పూర్తిగా తప్పు,అని మండిపడ్డారు. కాలనీ మధ్యలో వైన్ షాప్‌కు అనుమతివ్వకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గ్రామ చివర్లో ఏర్పాటు చేసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నూతనంగా పెట్టే వైన్ షాపులో సిట్టింగులు నడిపిస్తే ఊరుకునేది లేదని సత్యక్క అన్నారు.

# చెప్పులు లేకుండా సిద్దుల గుట్ట పై గిరి ప్రదీక్షణ



ఆర్మూర్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) ; ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంగళవారం నాడు ఆర్మూర్ సిద్ధుల గుట్ట ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో మంగి రాములు మహారాజ్,సిద్ధుల గుట్ట మహారాజ్ లతో కలిసి పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ అనేది ఒక పవిత్రమైన కొండ చుట్టూ చెప్పులు లేకుండా నడవడం. దీనిని చేయడం వల్ల పాపాలు తొలగిపోయి, కోరికలు నెరవేరుతాయని, మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**గిరి ప్రదక్షిణ విశేషాలు**

అర్థం: "గిరి ప్రదక్షిణ" అంటే పవిత్రమైన కొండ చుట్టూ ప్రదక్షిణ చేయడం. ఆచరణ: సాధారణంగా భక్తులు చెప్పులు లేకుండా కొండ చుట్టూ నడుస్తారు అని అరుణాచలం, యాదగిరిగుట్ట, సింహాచలం, అన్నవరం వంటి అనేక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఈ ఆచారం ఉంది అని కొన్ని ఏళ్లుగా మన ఆర్మూర్ లో కూడా చేయడం అదృష్టం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,సర్వ సమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# సుంకేట లతకు రూ.2 లక్షల భీమా చెక్కు గ్రామీణ బ్యాంక్ మేనేజర్



నిజామాబాద్ రూరల్: నవంబర్, 18 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరి కొండ మండలం కొండూరు గ్రామానికి చెందిన సుంకేట రమేష్ ఇటీవలే మరణించారు. అతని భార్య లతకు మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వాల్గోట్ శాఖ బ్రాంచ్ మేనేజర్ నారాయణ ,జనా సురక్ష కౌన్సిలర్ కల్పనా చేతుల మీదుగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా పథకం కింద 2.లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నిమ్మ నారాయణ మాట్లాడుతూ... బ్యాంక్ ఖాతాదారులందరూ ఆర్థిక భద్రత కోసం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పథకాల్లో చేరాలని, తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం ఇచ్చే జీవన్ జ్యోతి భీమా వంటి పథకాలు కుటుంబాలకు సంక్షేమ కవచంలా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో వాలీబాల్ పోటీలు



నిజామాబాద్ రూరల్: నవంబర్, 18 (ప్రజా జ్యోతి) : తెలంగాణ యూనివర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ (పురుషుల & మహిళల) టోర్నమెంట్ సోమవారం ఉదయం 11. గంటలకు వర్సిటీ క్రీడా మైదానం లో నిర్వహించామని డైరెక్టర్ స్పోర్ట్స్ డా. బాలకిషన్ గారు తెలిపారు. ఈ సెలెక్షన్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా. ప్రవీణ్ మామిడాల గారు, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి డాక్టర్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రతీ రోజూ క్రీడా మైదానం లో ప్రాక్టీస్ చేయాలని, క్రీడల ద్వారా వ్యక్తి పరి పూర్ణ వికాసం పొందుతారనితెలిపారు. వర్సిటీ క్రీడలను క్రీడా కారులను ప్రోత్సాహం ఇచ్చి వర్సిటీ క్రీడా విభాగం ను క్రీడా సౌకర్యాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు, క్రీడాకారులు తమ నైపుణ్యత ల ను పెంపొందించు కో వాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, డా. బి. బలమని, అనిల్ కుమార్, మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. బి. ఆర్. నేత జూ. అసిస్టెంట్ నరేశ్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి లైన్‌మ్యాన్ మహేందర్ కుటుంబానికి అండగా ట్రాన్స్‌కో

* **సతీమణి నాగలక్ష్మికి ఉద్యోగ నియామక పత్రం అందజేసిన అధికారులు.**

ఎడపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి గ్రామానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ మహేందర్ విధుల్లో ఉండగానే దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, మహేందర్ సతీమణి నాగలక్ష్మికి ప్రభుత్వ ఉద్యోగాన్ని మంజూరు చేస్తూ ట్రాన్స్‌కో నిజామాబాద్ ఎస్ఈ ప్రత్యేక కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మహేందర్ సేవలను స్మరించుకుంటూ, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ సిబ్బందికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, నిజామాబాద్, బోధన్ శాఖ ప్రతినిధులు, మహేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

ధర్పల్లి .నవంబర్ 18 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో వరి కొనుగోలు మహిళలకు లారీ కాంట్రాక్టర్లు సహకరించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా మని సీఎం అన్నారు దాన్ని కొరకే తెలంగాణలో మహిళా సంఘాల ఐకెపి సెంటర్ల ద్వారా వరి కొనుగోలు చేసి మహిళలకు అధిక లాభాలు సాధించడానికి సహకారం ఎప్పుడూ ఉంటుందని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సెంటర్ కు వచ్చిన కలెక్టర్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు అయితే ఐకెపి వరి ధాన్యం కాంట చేసి అలాగే ఉండిపోతున్నాయి లారీలు రావడం లేదు అని వారు కలెక్టర్ తెలియడం వల్ల అక్కడినుంచే లారీల కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి నాలుగు లారీలు పంపియాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట టీ వినయ కృష్ణారెడ్డి తోపాటు ధర్పల్లి ఎమ్మార్వో శాంత ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ల్యాబ్ టెక్నీషియన్లు

ఎడపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు సోమవారం ప్రజాభవన్‌లో ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్న రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నియామక ప్రక్రియ పురోగతిపై వివరాలు అడగగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడు డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌తో మాట్లాడినట్లు అభ్యర్థులకు తెలియజేశారు. నవంబర్ నెలలోనే కౌన్సెలింగ్, ఆర్డర్ కాపీల పంపిణీ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన హామీ ఇచ్చారన్నారు. తద్వారా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆర్డర్ కాపీలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం జరిగిందని ఎంపికైన అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల వ్యతిరేక మాస్ ప్రతిజ్ఞ కార్యక్రమం

ఎడపల్లి నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక మాస్ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా స్థాయి కార్యక్రమంలోభాగంగా మంగళవారం బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో సమావేశం జరగగా, అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ మాట్లాడుతూ 2025లో పోలీసు, ఎక్సైజ్, విద్య, మహిళాశిశు సంక్షేమ శాఖలతో కలిసి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, గ్రామాల్లో ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి కల్లు, మత్తు పదార్థాల వాడకంతో బాధపడుతున్న వారికి జిల్లా ఆసుపత్రిలో మానసిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ సి పి శ్రీనివాస్, ఎస్ హెచ్ ఓవెంకట నారాయణ, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, సిడిపిఓ పద్మ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ షేక్ వసీం, డిహెచ్ ఈడబ్ల్యూ స్వప్న, అంగన్వాడీ సిబ్బంది, పోలీస్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్‌సీ ఏడునెలల బకాయిలను వెంటనే చెల్లించాలి

*** టియుసిఐ రాష్ట్ర నాయకులు బి మల్లేష్.**



ఎడపల్లి నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : మున్సిపల్ కార్మికుల పీఆర్‌సీ వేతన బకాయిలు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (TUCI) నాయకులు మంగళవారం బోధన్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు డిమాండ్ నోటీసు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ మాట్లాడుతూ 2021లో చేపట్టిన పోరాటాల ఫలితంగా పీఆర్‌సీ అమల్లోకి వచ్చినప్పటికీ, కార్మికులకు గత ఏడు నెలల వేతన బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగకు ముందు 54 లక్షలు విడుదల చేస్తామని ప్రస్తుత కమిషనర్ జాదవ్ కృష్ణ హామీ ఇచ్చినా, దసరా, దీపావళి పండుగలు గడిచినప్పటికీ బకాయిలు అందలేదని వివరించారు. అంతేకాక, మున్సిపాలిటీలో మరణించిన లేదా రిటైర్ అయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులను నియమించాలి అనే ప్రభుత్వ నిబంధనలను బోధన్ మున్సిపాలిటీ పాటించడం లేదని మల్లేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లో నిబంధన ప్రకారం వారసత్వ నియామకాలు జరుగుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. గత ఆరు నెలలుగా పనిచేస్తున్న పదిమంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటు న్నాయని తెలిపారు. కొంతమంది కార్మికులను దూర ప్రాంతాలకు మార్చి వేదింపులకు గురి చేస్తున్న ధోరణి తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జరిగే పరిణామాలకు మున్సిపాలిటీయే బాధ్యత వహించాల్సి ఉంటుందని బి. మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు బి. పర్వయ్య, పి. భూమయ్య, జగదీశ్, మక్కయ్య, కార్మికులు రమేష్, పవన్, సుమత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

నిజామాబాద్ రూరల్ నవంబర్, 18 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం మదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగప్రమాదాలు,ఆరోగ్యపరమైనదుష్ప్రభావాలు,చట్టపరమైన పరిణామాలు గురించి ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులకు మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండేలా మార్గదర్శకత్వం అందించారు.యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం ఆందోళనకరమైందని, ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును రక్షించుకునే బాధ్యత వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక -మానసిక ఆరోగ్యంపై పడే ప్రభావాలు, వాటి గుర్తింపు, నివారణ చర్యలు, సమాజంపై వాటి దుష్ప్రభావాల గురించి వివరించారు. విద్యార్థులకు పోస్టర్లు,వీడియోలు, ఇంటరాక్టివ్ సెషన్‌ల ద్వారా సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కవిత రైస్ మిల్లో భారీ పిడిఎస్ బియ్యం పట్టివేత

**– మూడు వాహనాలు సీజ్**



నిజామాబాద్ రూరల్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ సమీపంలోని కవిత రైస్ మిల్లో పిడిఎస్ బియ్యం అన్‌లోడింగ్ జరుగుతుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ధర్పల్లి సీఐ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ బృందంతో కలిసి మంగళవారం ఉదయం మిల్లుపై దాడి నిర్వహించారు. దాడిలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న మూడు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. వెంటనే పోలీసులు విషయం గురించి జిల్లా సివిల్ సప్లై అధికారి డిటి రవి రాథోడ్‌కు సమాచారం అందించారు. డిటి రవి రాథోడ్ సంఘటన స్థలానికి చేరుకుని మిల్లులో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా మొత్తం 11,208 కిలోల పిడిఎస్ బియ్యం ఉన్నట్టుగా తూకం ద్వారా నిర్ధారణ అయినట్లు డిటి తెలిపారు. మూడు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై రామకృష్ణ వెల్లడించారు. తదుపరి విచారణలో భాగంగా డిటి రవి రాథోడ్ ఆధ్వర్యంలో ఆర్ఐ బృందం మిల్లోని ధాన్యం స్టాక్‌ను పరిశీలిస్తూ, పివిలింగ్ రికార్డులను చెక్ చేస్తూ సాయంత్రం 8 గంటల వరకు ఇన్‌స్పెక్షన్ కొనసాగించారు. స్టాక్‌లో ఎంత తేడా ఉందనేది పూర్తిస్థాయి తనిఖీ అనంతరం తెలియనుందని అధికారులు చెప్పారు. ప్రాథమిక విచారణలో పిడిఎస్ బియ్యం సిరిసిల్ల జిల్లాలోని చుట్టు పక్కల గ్రామాల నుండి కవిత రైస్ మిల్లు కు తెస్తున్నట్టు డ్రైవర్లు ఒప్పుకున్నట్లు సమాచారం. అలాగే గత కొంతకాలంగా పిడిఎస్ బియ్యం ఇక్కడకు తరలిస్తున్నామని కూడా డ్రైవర్లు వెల్లడించారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే రైస్ మిల్లులు ఇలాంటి అక్రమాలకు అడ్డా అవుతున్నాయి అని అన్నారు.





# విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం

రెంజల్, నవంబర్, 18 (ప్రజా జ్యోతి) : రెంజల్ మండల కేంద్రం లోని విద్యార్థులకు మంగళవారం మదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం రెంజల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ చంద్రమోహన్ తెలిపారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వి నియోగప్రమాదాలు,ఆరోగ్యపరమైనదు ష్ప్రభావాలు,చట్టపరమైన పరిణామాలు గురించి ఎస్ ఐ చంద్రమోహన్ విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులకు మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండేలా మార్గదర్శకత్వం అందించారు.యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం ఆందోళనకరమైందని, ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును రక్షించుకునే బాధ్యత వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక - మానసిక ఆరోగ్యంపై పడే ప్రభావాలు, వాటి గుర్తింపు, నివారణ చర్యలు, సమాజంపై వాటి దుష్ప్రభావాల గురించి వివరించారు. విద్యార్థులకు పోస్టర్లు,వీడియోలు, ఇంటరాక్టివ్ సెషన్‌ల ద్వారా సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో సాటాపూర్ మాజీ సర్పంచ్ జావిదోద్దీన్,కందుకుర్తి మాజీ సర్పంచ్ కలీం బేగ్, శోభన్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిరికొండ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యాధులపై అవగాహన

సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల&కళాశాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు డా.అనిత వైద్య బృందంచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 0-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ప్రధానంగా 4D's గుర్తింపు, నివారణ చికిత్స లక్ష్యంగా పరీక్షలు చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన డా. అనిత వారి వైద్యం బృందం చేత విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేశారు. ముఖ్యంగా:సాధారణ ఆరోగ్య పరీక్షకంటి, చెవి, దంతాల పరీక్ష ఎత్తుబరువు కొలతలు

* **హీమోగ్లోబిన్ స్థాయిల పరిశీలన.**

పోషణ లోపాలు, అభివృద్ధి లోపాల గుర్తింపుఅవసరమైన విద్యార్థులకు రిఫరల్ సేవలువైద్యులు విద్యార్థులకు శుభ్రత, పోషకాహారం, నీటిశుద్ధి, వ్యాధి నిరోధక అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆరోగ్య విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

ఎడపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలం జానకంపేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తిక మాసం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని భక్తిశ్రద్ధల మధ్య లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి పర్వదిన వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిజామాబాద్‌కు చెందిన కొండ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అపారంగా అన్నప్రసాదం పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళ్యాణ మహోత్సవాన్ని శ్రీరంగం కొండమాచారి నాయకత్వంలోని పరిచారకులు, అర్చక వర్గం పూర్తి వైభవంతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మంగళ హారతులతో దేవస్థానం అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. భక్త బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావించారు.




# బోధన్ డివిజన్‌లో సూపర్ సీనియర్ లకు ఘన సత్కారం

ఎడపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : అంతర్జాతీయ సూపర్ సీనియర్ సిటిజన్స్ డే వారోత్సవాలను పురస్కరించుకుని బోధన్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఎడపల్లి, బోధన్, కోటగిరి మండలాలకు చెందిన గంగాధర్ రావు పట్వారి తదితరులతో పాటు ఎడపల్లి మండలానికి చెందిన డి. జనార్ధన్, ఆర్. గోవర్ధన్ (జానకంపేట్) లను జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, స్థానిక తహశీల్దార్లు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వృద్ధుల సేవే సమాజ సేవ అని, సీనియర్ పౌరుల అనుభవం యువతకు మార్గదర్శకమని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ శ్రీ పి. విశ్వనాథం, డివిజన్ అధ్యక్షులు మురహరి, విఠల్ బ, ముత్తెన్న, శ్రీనివాసరావు, కాకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎడపల్లి ఫోరం నుండి జె. రాజేశం, సి. నారాయణ, డా. రాజలింగం, రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.